నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు





దయన్నను అక్కున చేర్చుకున్న అమ్మప్రేమ

2వ పేజీలో..

# ఎర్రబెల్లిని టెన్షన్ పెడుతున్న ఎన్నారై!





పాలకుర్తి (నేటి ఫోకస్‌న్యూస్) నవంబర్9:

ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకమైన నియోజకవర్గంగా మారిన పాలకుర్తి నియోజకవర్గంలో రాజకీయం రసవత్తరంగా మారింది. ఓటమి ఎరుగని నేతగా పేరు తెచ్చుకున్న ఎర్రబెల్లి దయాకర్ రావును ఈ ఎన్నికల్లో ఓడించే లక్ష్యంతో హస్తం పార్టీ వ్యూహాలు రచిస్తోంది. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకి కంచుకోటగా ఉన్న పాలకుర్తి నియోజకవర్గంలో ఎర్రబెల్లి దయా కర్‌రావుపై పోటీకి ఓ ఎన్నారై రంగంలోకి దిగింది.

దయాకర్‌రావుపై ఎన్‌ఆర్ఐ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పోటీ చేస్తారని అంతా భావించారు. కానీ పౌరసత్వ సమస్య కారణంగా ఆమె కోడలు యశస్విని రెడ్డిని అభ్యర్థిగా బరిలోకి దించారు. అభ్యర్థిగా అవకాశం దక్కించుకున్న యశస్విని రెడ్డి కూడా ప్రజాక్షేత్రంలో దూసుకుపోతున్నారు. ఎర్రబెల్లి రాజకీయ అనుభవంలో సగం వయసు కూడా లేని యువతి రాజకీయ ఆరంగేట్రం చేసి ఎర్రబెల్లికే సవాల్ విసురుతూ ఉండడంపై స్థానికంగా ఆసక్తికరచర్చ జరుగుతుంది.

ఇప్పటివరకు ఒకసారి ఎంపీగా ఆరుసార్లు ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించిన ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి నియోజకవర్గం లో తిరుగులేని నాయకుడిగా ఎదిగారు. ప్రస్తుతం రాష్ట్ర మంత్రిగా కొనసాగుతూ ఏడోసారి అసెంబ్లీలో అడుగుపెట్టడానికి ఎన్నికల బరిలోకి నిలిచారు. ఎర్రబెల్లి దయాకర్ రావు విజయం సునాయాసంగా జరుగుతుంది అని భావిస్తే, ఎన్‌ఆర్ఐ యశస్వినీ రెడ్డి ఎన్నికల బరిలోకి దిగడంతో అది కాస్త జటిలంగా మారింది. మిగతా 2లో..







# ముస్లింల సంక్షేమం కాంగ్రెస్‌తోనే..

- కాంగ్రెస్ పాలకుర్తి ఇంచార్జ్ అనుమండ్ల ఝాన్సీ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీలో చేరిన ముస్లిం సోదరులు



తొర్రూర్ (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 08:

**పట్టణ, మండల కేంద్రంలో** చెందిన సుమారు 60 మంది ముస్లిం సోదరులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ మాజీ బ్లాక్ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకిరాల హరి ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ అహ్మద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ అనుమండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో మిగతా 2లో..

# ఎర్రబెల్లిని టెన్షన్ పెడుతున్న ఎనార్ఐ!

(మొదటిపేజీ తరువాయి..)

పాలకుర్తి నియోజకవర్గంలోకి ఎంట్రీతోనే ఝాన్సీ రెడ్డి ఆమె కోడలు యశస్విని రెడ్డి భారీ ర్యాలీ నిర్వహించి గులాబీ మంత్రికి టెన్షన్ పుట్టించారు. ఎర్రబెల్లి దయాకర్ రావు పై విరుచుకుపడుతూ, తమకు అవకాశం ఇస్తే నిజమైన అభివృద్ధి ఏమిటో చూపిస్తామని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. పారాచ్యూట్ నేతలకు పాలకుర్తిలో స్థానం లేదని ఎర్రబెల్లి దయాకర్ రావు వారి మాటలను తిప్పికొట్టే ప్రయత్నం చేస్తున్నారు.

ప్రత్యర్థులు ఎవరైనా సరే గెలుపు మాత్రం తనదేనని ఎర్రబెల్లి ధీమా వ్యక్తం చేస్తున్నారు. అంగబలం, అర్థబలం ఉన్న ఝాన్సీ రెడ్డి దూకుడు చూసి ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రస్తుతం నియోజకవర్గంలో విరివిగా పర్యటిస్తూ కాలికి బలపం కట్టుకొని తిరుగుతున్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు తో పాటు ఆయన సతీమణి ఉషా దయాకర్ రావు కూడా ప్రచార పర్వాన్ని కొనసాగిస్తున్నారు. మొత్తానికి ప్రస్తుతం



పాలకుర్తి నియోజకవర్గం లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకి టెన్షన్ పట్టుకుంది.

## దయన్నను అక్కున చేర్చుకున్న అమ్మ ప్రేమ..

**రాయపర్తి (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 08:**

మండల పరిధిలోని జేతురాం తండాలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు కు ఒక మహిళ సద్ది బువ్వను తీసుకొచ్చి ఆప్యాయంగా తినిపించి అమ్మ ప్రేమను చాటింది.అనంతరం మహిళా మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు అందించి మాకు అండగా నిలబడ్డ దేవుడు కేసీఆర్ అని తన మనసులో మాటను వ్యక్తం చేసింది .దయన్న వచ్చిన తర్వాతనే పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందిందని మంత్రిగా ప్రాతినిధ్యం వహించిన తర్వాత మరింత అభివృద్ధి జరిగిందని ఈసారి కూడా గెలిపిస్తానని మంత్రికి హామీ హామీ ఇచ్చింది. ఈ కార్యక్రమంలో బిల్లా సుధీర్ రెడ్డి. తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం..

(మొదటిపేజీ తరువాయి..)

కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. పార్టీలోకి చేరిన వారికి ఝాన్సీ రెడ్డి పార్టీ కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ముస్లింల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి తోడ్పాటును అందించిందని తెలుపుతూ ముస్లిం విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించి విద్యార్థులు చదువులకు కృషి చేసింది కేవలం కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ స్కీములకు యువత మరియు వివిధ వర్గాల ప్రజలు ఆకర్షితులై పార్టీలో చేరడానికి ముందుకు వస్తున్నారన్నారు. త్వరలో జరిగే తెలంగాణ రాష్ట్రంలో పాలకుర్తి నియోజకవర్గంలో జెండా ఎగరడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు మహమ్మద్ యాకూబ్ పాషా, మహమ్మద్ మౌలానా, మహమ్మద్ గుమ్ షావలీ, మహమ్మద్ రహీం ఖాన్, షేక్ బాబా,సయ్యద్ అంజుమ్, మహమ్మద్ సలాం పాషా, మహమ్మద్ సాహెబ్, మహమ్మద్ సలీం పాషా, మహమ్మద్ యాకుబ్ పాషా, మహమ్మద్ గఫార్, మహమ్మద్ అన్వర్,షేక్ బేబాని,మహమ్మద్ యాదుల్, మహమ్మద్ అలీమ్ ఖాన్, మహమ్మద్ కలీమ్ ఖాన్,షేక్ యాకుబ్ పాషా,మహమ్మద్ పాషా, అహ్మద్ ఖాజా, మహమ్మద్ ఇబ్రహీం, మహమ్మద్ సైదా మరియు మహ్మద్ యాకుబ్ పాషా పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు





**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 08:**

మండలోని మాటేడ్ గ్రామం లో టిపిసిసి సభ్యుడు ముత్తినేని సోమేశ్వర్ రావు,పిఎసిఎస్ చెర్మన్ కాకిరాల హరి ప్రసాద్ ఆధ్వర్యంలో బిఆ ర్ఎస్ పార్టీకి చెందిన 250 మంది నాయకులు యువకులు పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి నాయకురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి కాంగ్రె స్ పార్టీలో చేరారు.. వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తిలో ఎర్రబెల్లి దయాకర్‌రావును ఓడించడానికి ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ సైనికులు గా పనిచేయాలని కోరారు..అనంతరం కాంగ్రె స్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల ను ప్రతి కుటుంబానికి చేరే విధంగా కార్యకర్తలు పని చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కల్వకో లను సురేందర్ రాజు కుమారుడు దినేష్ రాజు, వార్డు మెంబెర్‌లు ఆకుల ప్రశాంత్ దీకొండ సత్త య్య గౌడ సంఘం సర్పంచ్ దీకొండ వెంకన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# అచ్చంపేటలో పోలీసుల కవాతు

- ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి
- ఎన్నికల దృష్ట్యా 144 సెక్షన్ అమలు
- పట్టణంలో పోలీస్‌లు, స్పెషల్ పార్టీ టీంతో ర్యాలీ
- అచ్చంపేట డీఎస్పీ కృష్ణ కిషోర్ వెల్లడి





**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ నవంబర్ 8:**

రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నియోజకవర్గంలో ప్రతి ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా ఉపయోగించుకోవాలని, ఎన్నికల సందర్భంగా ఎవరైనా ఆకతాయి వాళ్లు అగాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని బుధవారం అచ్చంపేట పట్టణంలో డిఎస్పి కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో సిఐలు, నియోజకవర్గంలో ఉన్న వివిధ మండలాల ఎస్సైలు, పోలీసులు, స్పెషల్ పార్టీ బృందంతో భారీ కావత్ నిర్వహించారు. అచ్చంపేట పట్టణంలోని ప్రధాన మార్గం వెంట పోలీసుల వాహనాలతో పాటు డిఎస్పి, సిఐలు, ఎస్సైలు, పోలీసులు, స్పెషల్ పార్టీ బృందాలతో ర్యాలీ కొనసాగించారు. ఈ సందర్భంగా డిఎస్పి కృష్ణ కిషోర్ మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల ను దృష్టిలో పెట్టుకొని నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల దృష్ట్యా ఎక్కడైనా అల్లర్లు, గొడవలు సృష్టిస్తే వారిపైన చట్టపరమైన చర్యలు, క్రిమినల్ కేసులు పెట్టబడతాయని ఈ సందర్భంగా తెలిపారు. ఎన్నికల దృష్టిలో పెట్టుకొని 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ మీ మీ గ్రామాలలో ఎలాంటి అల్లర్లు చోటు చేసుకోకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. ఆకతాయిలు ఎక్కడైనా గొడవలకు పాల్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం తెలపాలన్నారు. సమాచారం తెలిపిన వ్యక్తిని గోప్యంగా ఉంచుతామన్నారు. పోలీసులకు నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. చట్టం ఎవరికి చుట్టం కాదని, ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు ఓర్పు, సహనంతో ఉండి పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట, అమ్రాబాద్ సిఐలు అనుదీప్, ఆదిరెడ్డి, ఎస్సైలు వీరబాబు, శ్రీనివాసులు, శేఖర్ గౌడ్, వీరమల్ల, కళ్యాణ్, గురుస్వాములతో పాటు మరికొంతమంది ఎస్సైలు పాల్గొన్నారు. అదేవిధంగా స్పెషల్ పార్టీ పోలీస్ బృందం, ఏఎస్ఐలు, కానిస్టేబుల్స్, హెూంగార్డ్స్ లు పాల్గొన్నారు.





## బీఎస్పీ అభ్యర్థి మోత్కూరి నాగార్జునకు

# అడుగడుగునా బ్రహ్మరథం

- నామినేషన్ సందర్భంగా వందలాదిగా తరలివచ్చిన నీలిరంగు ప్రజానీకం
- నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకుంటుండ్రు
- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి మోత్కూరి నాగార్జున

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి పోకస్ న్యూస్) -చారకొండ వెంకటేష్, నవంబర్ 8:**

బహుజన సమాజ్ వాది పార్టీ నుండి మొట్టమొదటిసారిగా అచ్చంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మోత్కూరి నాగార్జున కు ప్రజలు వందలాదిగా ఘన స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పలికారు. బుధవారం నామినేషన్ వేయడానికి వస్తున్న నాగార్జునకు నీలిరంగు ప్రజలు తప్పట్లు, డప్పులతో బానిసంచ పేలుస్తూ అడుగడుగునా ప్రజలు  అర్షద్వానాలతో రోడ్డుషో ద్వారా నామినేషన్ వేయడానికి వచ్చి రెండు నామినేషన్ దాఖలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి నాగార్జున మాట్లాడుతూ.. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అచ్చంపేట ప్రాంతంలో ఉన్న బడుగు బలహీన వర్గాల ప్రజలు నేటికీ అన్ని రంగాలలో పూర్తిగా వెనుకబడి ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలను నిండా ముంచారని, గడిచిన తొమ్మిదిన్నర ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి కాలయాపన చేశారని ఆయన విమర్శించారు. గతంలో కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు అధికారంలో ఉండి కూడా ప్రజలకు ఒరగబెట్టింది లేదని ఆయన మండిపడ్డారు. ప్రజలు ప్రస్తుతం రానున్న ఎన్నికలలో దృష్టిలో పెట్టుకొని కొత్త పార్టీ కి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ బి ఎస్ పి పార్టీ ఏనుగు గుర్తుకు ఓటు వేసి అచ్చంపేట పట్టణంలో నీలిరంగి జెండా ఎగరవేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన ధర్మ వ్యక్తం చేశారు. దేశంలో, రాష్ట్రంలో నియోజకవర్గాలలో బీఎస్పీ పార్టీ విజయకేతనం ఎగరవేయడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలు వందల సంఖ్యలో పాల్గొన్నారు.








## పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులపై

# దృష్టి పెట్టాలి: కలెక్టర్

**మహబూబాబాద్, (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 08:**

పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక ఆదేశించారు.ఐ.డి.ఓ.సి.లోని కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసిన పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ... పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. నీటి సమస్య ఉండకూడదని, రన్నింగ్ వాటర్ కనెక్షన్ ఉండి తీరాలన్నారు. పోలింగ్ కేంద్రంలో 2 ట్యూబ్ లైట్స్, వెబ్ కాస్టింగ్, సిసి కెమెరాల ఏర్పాటుకు 2 త్రి ప్లగ్ పిన్స్ ఏర్పాటు చేయాలన్నారు. వారంలోగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణలు  పూర్తి చేయాలన్నారు.ఎంపీడీవోలు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించాలని వసతుల కల్పనపై నివేదిక ఇవ్వాలన్నారు.గొల్లచెర్ల లో చేపట్టిన ర్యాంపు నిర్మాణాలు వీల్ చైర్ కు అనుకూలంగా లేవని అధికారులు ప్రతి పోలింగ్ కేంద్రంలోని రాంపులను వీల్ చైర్ కు అనుకూలంగా ఉన్నది లేనిది పరిశీలించాలన్నారు. గూడూరు బయ్యారం ఏజెన్సీ మండలాలలో వసతి గృహాలను వినియోగించుకోవాలని పోలింగ్ కేంద్రాల నుండి వసతి గృహాల వరకు రవాణా సౌకర్యం ఏర్పాటు చేయించాలన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమం క్రింద చేపట్టిన పోలింగ్ కేంద్రాల లోని పాఠశాలల్లో తప్పనిసరిగా ప్రహరీ నిర్మాణం చేపట్టాలని, మిగతా వాటిల్లో బార్ కేడింగ్ చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా అధికారులు ఎంపిడివోలు,మున్సిపల్ కమిషనర్ లు పాల్గొన్నారు.

నేటి ఫోకస్ న్యూస్
గురువారం 09, నవంబర్, 2023







## బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని

# బొడ్రాయికు పూజలు

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 08:

త్వరలో తెలంగాణలో జరగబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం,ప్రభుత్వం నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు అధికారంలోకి రావాలని రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి,ఎంపీపీ అంజయ్య , మాజీ ఎంపిపి కర్నె సోమయ్య జెడ్పిటీసీ మంగళంపెల్లి శ్రీనివాస్, మున్సిపల్ ఛైర్మెన్ రామచంద్రయ్య ప్రజా ప్రతినిధులు స్థానిక బొడ్రాయి దేవతకు కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం తొర్రూర్ పట్టణంలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించి బీఆర్ఎస్ ప్రభుత్వం మ్యానిపెస్టో లో కొత్తగా ప్రకటించిన తెలంగాణ ప్రజలకు ధీమా పేరుతో అర్హులైన మహిళకు సౌభాగ్యలక్ష్మి పథకం కింద 3000/- రూపాయల జీవన భృతి, 400/- రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందించే విషయంపై , వృద్ధులకు, వితంతువులకు ఐదు వేల నూటపదహార్ల రూపాయలు,వికలాంగులకు ఆరు వేల నూటపదహార్ల రూపాయల ఆసరా పెన్షన్ అందించే తదితర అంశాలపై తొర్రూర్ పట్టణంలోని వార్డుల లోని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం , నియోజకవర్గంలో ఎర్రబెల్లి దయాకర్ రావు అధికారంలోకి రావడానికి తమసహాకారం అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ దొంగరి రేవతి శంకర్,కర్నె నాగజ్యోతి-నాగరాజు బిజ్జాల అనిల్, ఎన్నమనేని శ్రీనివాసరావు,పట్టణ,మండలం అధ్యక్షులు రామిని శ్రీనివాస్, పసుమర్తి సీతరాములు, కుర్ర శ్రీనివాస్,పంజా కల్పన, మహమ్మద్ జలీల్, రాయిశెట్టి వెంకన్న,వార్డు అధ్యక్షులు రెడ్డబోయిన మహేష్ పట్టణ వ్యాపార ప్రముఖులు నూనె మోహన్ రావు,రామ్మూర్తి, గాండ్ల వెంకన్న స్థానిక స్వచ్ఛంద సంఘాల మహిళలు, మైనార్టీ ప్రతినిధులు, పార్టీ అభిమానులు, నాయకులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



## చంద్రబాబుపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 08:

మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని అరెస్టు అక్రమమని టీడీపీ తొర్రూరు, పెద్దవంగర మండలాల అధ్యక్షులు భోగ భాస్కర్, బైన బిక్షపతిలు అన్నారు. పట్టణ కేంద్రంలో టీడీపీ మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా భాస్కర్,బిక్షపతి మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ప్రపంచ వ్యాప్త గుర్తింపు తెచ్చిన చంద్రబాబును అరెస్టు చేయడం దారుణమన్నారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి రిమాండ్‌కు తరలించి జగన్ పైశాచికానందం పొందాడని,సీఐడీ తన విచారణ సమయంలో ఒక్క శిక్షణ కేంద్రాన్నీ సందర్శించలేదని, ఎక్కడా తనిఖీలు చేయలేదని శిక్షణ పొందిన లక్షలాది విద్యార్థులెవరినీ శిక్షణ గురించి ప్రశ్నించలేదని, అయినా అక్రమాలు జరిగాయని తేల్చటం సరికాదన్నారు. చంద్రబాబును అరెస్టు చేసినందుకు సీఎం జగన్ త్వరలోనే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృశ్చర్యలను ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ఆయనకు తగిన బుద్ధి చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి భోగ అహల్య కుమార్, టిడిపి నాయకులు సముద్రాల సోమయ్య, సురేందర్, రమేష్, యాకయ్య, శీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవ చేసే వారికే పట్టం కట్టాలి

### - స్వదేశీ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు నరసింహారాజు

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 08: ప్రజాసేవ చేసే వారినే పాలకుర్తి ఎమ్మెల్యేగా గెలిపించాలని భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షుడు ప్రతి కంఠం లక్ష్మీ నరసింహరాజు తెలిపారు. పట్టణ కేంద్రంలో స్వదేశీ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పిఎల్ నరసింహరాజు మాట్లాడుతూ.. ఎన్నికల్లో ధన ప్రవాహం పెరిగిందని, డబ్బులు ఉన్నవారు మాత్రమే పోటీ చేయాలనే సంస్కృతి ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదన్నారు. ప్రజాసేవ కాంక్ష ఉండి నీతి నిజాయితీగా పనిచేసే అభ్యర్థులను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.పాలకుర్తి నియోజకవర్గానికి ఘన చరిత్ర ఉందని, ఇక్కడి ప్రజలు గొప్ప చైతన్యం కలిగి ఉంటారని తెలిపారు. పాలనలో మార్పు రావాలన్నా.. రాష్ట్రం అభివృద్ధి జరగాలన్నా మంచి అభి అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ నికార్సైన అభ్యర్థులను ఉమ్మడి వరంగల్ జిల్లాలో బరిలో నిలిపిందని గుర్తు చేశారు. తన అభ్యర్థిత్వానికి మద్దతు పలికి గెలిపించాలని కోరారు. అవినీతి పాలకులకు ఈ ఎన్నికల్లో చరమగీతం పాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు సందీప్, వంశీ, రాజు, నరేష్ పాల్గొన్నారు.







## అమ్రాబాద్‌లో జోరందుకున్న ప్రచారం

- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి..
- పేదలకు అండగా గులాబీ జెండా..
- ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

అమ్రాబాద్( నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 8

అమ్రాబాద్ మండలంలో జోరందుకున్న బిఆర్ఎస్ ప్రచారం, బుధవారం దోమల పెంట గ్రామంలో బిఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణలో బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ కటకం మహేష్ లు అన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ సంక్షేమ పథకాలు మేనిఫెస్టోలో ఉన్న అంశాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో, నియోజకవర్గంలో బిఆర్ఎస్ చేస్తున్న ప్రతి ఒక్కరి కృషితో బిఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలని కోరుతున్నారు. ప్రతి ఒక్కరూ బి ఆర్ ఎస్ అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని తెలియజేస్తున్నారు. గడపగడపకు వెళ్లి బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## విద్యార్థుల ఉన్నతిలో అధ్యాపకుల పాత్ర కీలకం

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 08:

విద్యార్థుల ఉన్నతిలో అధ్యాపకుల పాత్ర కీలకమని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రెబ్బ శ్రీనివాసరావు తెలిపారు. ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులైన బరిగెల నారాయణను పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు ఘనంగా సత్కరించారు.నూతన పదవికి న్యాయం చేయాలని, అధ్యాపకుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని సహచర అధ్యాపకులు కోరారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. అధ్యాపకులు సమాజ నిర్దేశకులని, విద్యార్థులను ఉత్తమ మానవ వనరులుగా తయారు చేయడంలో వారి పాత్ర కీలకమని తెలిపారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడంలో అధ్యాపకుల పాత్ర ఎనలేనిదని తెలిపారు. నారాయణ అంకిత భావాలను గల అధ్యాపకుడు అని, ఆయన నూతన పదవికి సంపూర్ణ న్యాయం చేస్తాడని ఆకాంక్షించారు.నారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీ అధ్యాపకుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. ఎస్సీ, ఎస్టీ అధ్యాపకులు ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమేష్, కుమారస్వామి, సువర్ణ, అన్నపూర్ణ , ఉప్పలయ్య, నరసయ్య, మల్లయ్య, అనిత, చారి, శివ, రామకృష్ణ, రాజేష్, అలీలు ఉన్నారు.